ప్రజాశక్తి

శనివారం 11 మే 2024 12 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పోలింగ్ సామగ్రి తరలింపులో

లోపాలకు ఆస్కారం ఇవ్వొద్దు

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో పనిచేసే అధికారులు ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా ఎన్నికల సంఘం నిర్ధేశించిన మార్గదర్శ కాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ దిశగా తీసుకోవలసిన చర్యలపై వారితో శుక్రవారం ప్రకాశం భవనంలోని స్పందన హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల కమిషన్ ఆదేశించిన ప్రకారం లేఅవుట్ వేసి సైన్ బోర్డులు, టేబుల్స్, కుర్చీలు, ఇతర ఏర్పాట్లను చేయాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందికి ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే నివత్తి చేసేలా ప్రత్యేక కేంద్రాన్ని (ట్రైనింగ్ ఆన్ డిమాండ్) కూడా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం సిబ్బందికి అందేలా చూడాలన్నారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రానికి తీసుకువచ్చిన సామాగ్రిని స్వీకరించేటప్పుడు అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సమయంలో సిబ్బందికి అందించిన సామాగ్రి, ఈవిఎంలనే తీసుకువచ్చారో లేదో వాటి క్రమ సంఖ్యను పోల్చి సరిచూసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైన చోట సీలు వేశారో లేదో గమనించాలన్నారు. లోపరహితంగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలపై అవగాహన కలిగి వాటిని అనుసరించాలని స్పష్టం చేశారు. మెంటార్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీటిని ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. ఇవే అంశాలపై తొలుత అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లతోనూ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఒంగోలులో చంద్రబాబు సభకు హాజరైన జనం

మాట్లాడుతున్న చంద్రబాబు, పక్కనే దామచర్ల, మాగుంట

జగన్ రెడ్డి పాలనలో..

ప్రజలందరూ విసిగిపోయారు..

- రాష్ట్ర అభివృద్ధి బాధ్యత కూటమిదే
- ప్రకాశం జిల్లాను మరింత అభివృద్ధి చేస్తా..
- మాగుంట, దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత టిడిపి–బిజెపి–జనసేన కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సైకో జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజా గళం సభలో పాల్గొనేందుకు ఆయన శుక్రవారం రాత్రి ఒంగోలు వచ్చారు. స్థానిక పిటిసి హెలీప్యాడ్‌కు చేరుకున్న నారా చంద్రబాబు నాయుడుకి జిల్లా శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఒంగోలు రాజధాని హోటల్ సెంటర్ నుంచి నెల్లూరు బస్టాండ్, కలెక్టరేట్, చర్చి సెంటర్ మీదుగా మిరియాలపాలెం సెంటర్ వరకు నిర్వహించిన రోడ్ షోకు విశేష స్పందన లభించింది. ఓపెన్ టాపు జీపుపై నిలబడిన చంద్రబాబు నాయుడు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కేరళ సంప్రదాయ వాయిద్య బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రబాబు నాయుడుపై టిడిపి నాయకులు పూలవర్షం కురిపించారు. చర్చి సెంటర్ వద్ద నారా చంద్రబాబు నాయుడుకి గజమాలతో సత్కరించారు. అనంతరం మిరియాల పాలెం సెంటర్ వద్ద జరిగిన ప్రజా గళం సభలో ప్రజలను ఉద్దేశించి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఒంగోలు ఎప్పుడు వచ్చినా ప్రజలలో అదే ఉత్సాహం కనిపిస్తోందన్నారు. తన రాజకీయ జీవితంలో ఇటువంటి అహంకార ముఖ్యమంత్రిని చూడలేదని తెలిపారు. ప్రజల భూములకు హాని కలిగించే ▶ 2లో

నేటితో ప్రచారానికి తెర

- సాయంత్రం ఆరు గంటల వరకే సమయం..
- ప్రచారంలో వేగం పెంచిన అభ్యర్థులు

ప్రచారంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న టిడిపి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికల ప్రచార పర్వానికి శనివారంతో తెరపడనుంది. శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి అభ్యర్థులు ప్రచారం నిలిపేయాలని ఎన్నికల స్పష్టం చేశారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ జరుగుతున్న నేపథ్యంలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు అన్ని గ్రామాలు, వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. పార్టీల అభ్యర్థులతో పాటు వారి కుటుంబసభ్యులు కూడా ముమ్మర ప్రచారం చేస్తున్నారు. రోడ్ షోల కంటే ఇంటింటికి తిరిగి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు ప్రాధాన్యతనిచ్చారు. తమ అభ్యర్థులను బలపరుస్తూ టిడిపి అధినేత చంద్రబాబు వేమూరు, రేపల్లే, చీరాల, పర్చూరు, బాపట్ల నియోజకవర్గాల్లో పర్యటించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపారు. వైసిపి అధినేత జగన్ మేదరమెట్ల వద్ద జరిగిన సిద్ధం సభలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒక్క రేపల్లె నియోజకవర్గంలో జరిగిన సభలో మాత్రమే జగన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల చీరాల వచ్చారు. తర్వాత బాపట్ల నియోజకవర్గం కర్లపాలెంలో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగించారు. చీరాల టిడిపి అభ్యర్థి ఎంఎం.కొండయ్య తరపున ఆయన అల్లుడు సినీనటుడు నిఖిల్ సిద్దార్థ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ప్రధానంగా వైసిపి అభ్యర్థులు తాము సొంతంగానే ఎన్నికల ప్రచారం చేసుకున్నారు. భారీ సభలు, పెద్ద నేతలు వచ్చి ప్రచారం చేయడాలు లాంటివి వారు పెట్టుకోలేదు. అధిక మొత్తంలో ఖర్చు, సమయం వృథా అన్నట్లుగా తమ ఎన్నికల ప్రచారాలు చేపట్టారు. వైసిపి తరపున ఎన్నికల ముందు వరకు పార్టీ ఇన్‌ఛార్జీలుగా ఉన్న వారిని తప్పించి కొత్త అభ్యర్థులను ఎన్నికల బరిలోకి తేవడం వారికి కలసి రాలేదు. ముఖ్యంగా పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులకు ధీటుగా వైసిపి అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లలేకపోయారు. ఈ నియోజకవర్గాల్లో వైసిపి నుంచి అత్యధికంగా టిడిపిలోకి వలసలు జరిగాయి. పర్చూరు నియోజకవర్గంలో వైసిపికి కోలుకోలేని నష్టం వాటిల్లింది. గ్రామాల్లో ఉన్న రెండు గ్రూపుల వారు టిడిపిలో చేరిన ఘటనలు చోటుచేసుకున్నాయి. వేమూరులో మేరుగు నాగార్జున స్థానంలో వచ్చిన వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబుకు గట్టి పోటీ ▶ 2లో



ర్యాలీలో పాల్గొన్న అన్నా వెంకట రాంబాబు

చచ్చేవాళ్లకు రాజకీయాలెందుకు?

- ప్రజా సేవ చేసే 'అన్నా'నే గెలిపించాలి
- బైక్ ర్యాలీలో ఎపిఐఐసి చైర్మన్ జంకె

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రజలకు ఏదైనా మంచి చేసి ఓట్లు అడగాలి గానీ, మీరు ఓట్లు వేయకపోతే చచ్చిపోతానని చెప్పుకునే వాళ్లకు అసలు రాజకీయం ఎందుకని ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి పరోక్షంగా కందుల నారాయణరెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు విజయాన్ని కాంక్షిస్తూ.. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ హోటల్ సెంటర్లో ఆయన మాట్లాడారు. వైసిపి అభ్యర్థిగా అన్నా రాంబాబు పోటీ చేస్తున్నారని, ఆయన దానం చేసేవారే గానీ, ప్రజల ఆస్తులు దోచుకునేవారు కాదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎంఎల్ఎగా అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచార రథంపై వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబుతో పాటు ఎపి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా శంశీర్ అలీ బేగ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్న హనుమాన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, చేతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, మాజీ ఎఎంసి చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు నెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం సహకార దర్శి కంది ప్రమీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ కోసం బిజెపిని ఓడించాలి

ఎన్నికల ప్రచారంలో ఇండియా వేదిక నాయకులు పి కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని ఓడించాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిజెపి కూటమిని, వైసీపీని ఓడించాలని సిపిఎం నాయకులు పి కొండయ్య అన్నారు. శనివారం చీరాల నియోజకవర్గం ఇండియా వేదిక కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణ మోహన్ గెలుపు కోసం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన చైతన్య రథం ఆర్టీసీ బస్టాండు, జయంతిపేట సెంటర్, పేరాల సెంటర్, వాడరేవు తదితర గ్రామాల్లో సాగింది. వారు మాట్లాడుతూ మతోన్మాదంతో గుజరాత్ గోద్రా ఘటనలో ముస్లింలను ఊతకోత కోసిన, మణిపూర్‌లో క్రైస్తవులను, ఆడవారిని నగ్నంగా ఊరేగించిన వారిని రాష్ట్ర ప్రజలు ఓడించాలని అన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ బండ ధరలు దుర్మార్గ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని వదిలేసిన వైసిపి ప్రభుత్వ తిరోగమన విధానాల గురించి వివరించారు. విశాఖ ఉక్కు ప్రైవేటు కంపెనీలకు అమ్ముతున్నా పట్టించుకోలేదని, రాష్ట్రాన్ని రాజధానిలేని రాష్ట్రంగా మార్చారని అన్నారు. ప్రతిపక్ష టీడీపీ అన్ని విషయాల్లో బిజెపిని సపోర్టు చేస్తోందని, అధికారమే పరమావధిగా మతోన్మాద బీజేపీని బలపరుస్తోందని అన్నారు. బాపట్ల పార్లమెంటులో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసాద్ హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త అని, ఆయనకు పచ్చ చొక్కా తొడిగి టిడిపి అభ్యర్థిగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జేడీ శీలంను, చీరాల అసెంబ్లీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపాటి బాబురావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో దళిత హక్కుల వేదిక నాయకులు మాచవరపు జూనియన్, సిపిఎం నాయకులు జయరాజు, సిపిఐ నాయకులు బత్తుల శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థుల ప్రచారంలో మాట్లాడుతున్న నాయకులు

పీపుల్స్ మేనిఫెస్టో విడుదల

శాస్త్రీయ దక్పథం, నాణ్యమైన విద్య, మంచి వైద్యం కావాలి ● జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 (ఏ.హెచ్) ప్రకారం సమాజంలో శాస్త్రీయ కృథాన్ని పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలని, ఎన్నికల్లో నిలబడిన రాజకీయ పార్టీలు అందుకు తగిన ప్రణాళిక ప్రకటించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి అన్నారు. శుక్రవారం గిద్దలూరులోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్‌లో జెవివి ఆధ్వర్యంలో పీపుల్స్ మేనిఫెస్టో ఆవిష్కరణ జరిగింది. జెవివి గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత జెవివి పీపుల్స్ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. అనంతరం పీపుల్స్ మేనిఫెస్టోపై జెవివి రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి మాట్లాడుతూ ఈ సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలను దేశం కోసం, భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రజల పక్షాన పీపుల్స్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేయాలని, ప్రభుత్వ వ్యవహారాలను మతం నుంచి వేరు చేయాలని, సైన్సును, శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించే విధంగా రాబోయే ప్రభుత్వాలు ఉండాలని అన్నారు. నీటిని అరుదైన ప్రజల సంపదగా పరిగణిస్తూ జాతీయ నీటి విధానాన్ని మళ్లీ రూపొందించాలని, జీవించే హక్కులో భాగంగా నీటి హక్కును గుర్తించాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం శుభ్రమైన తాగునీరు దేశంలోని అన్ని ఇళ్లకు సరఫరా చేయాలని జెవివి రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి డిమాండ్ చేశారు. జెవివి గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన విద్యా విధానం (ఎన్ఈపి) ఉపసంహరించుకోవాలని, విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ నుంచి కేటాయించాలని మేనిఫెస్టో డిమాండ్ చేస్తోందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు బి ఆదినారాయణ మాట్లాడుతూ ఆహార హక్కుతో పాటుగా ఆరోగ్యం, విద్య, ఉపాధి, సామాజిక రక్షణ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలను అమలు చేసేందుకు తమ కార్యాచరణ పథకాలను ప్రకటించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీరణ చర్యలు ఉపసంహరించుకోవాలని శాస్త్ర-సాంకేతిక రంగాలలో దేశీయ పరిశోధనలకు జిడిపిలో కనీసం రెండు శాతానికి ప్రభుత్వ కేటాయింపులు పెంచాలని, ఈ మేనిఫెస్టోను విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీరాములు, గర్రె శ్రీనివాసులు, వై బాల గురువయ్య, శంకర్‌రెడ్డి, ఎం రామచంద్రారెడ్డి, ఈశ్వరయ్య, రామచంద్రారావు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను విడుదల చేస్తున్న జెవివి నాయకులు

జగన్ రెడ్డి పాలనలో..

ప్రజలందరూ విసిగిపోయారు..

(మొదటిపేజీ తరువాయి)

ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తానని, ఆస్తులకు రక్షణగా ఉంటానని హామీ ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం తాను పోరాడుతున్నానని, సినిమాలలో కాకుండా నిజమైన హీరోగా పవన్ కళ్యాణ్ నిలిచారన్నారు. ప్రభుత్వం చేసే అన్యాయాలను ప్రశ్నించిన పవన్ కళ్యాణ్‌పై వైసిపి శ్రేణులు, మాజీ మంత్రులు వ్యక్తిగత దూషణలకు దిగారన్నారు. ఎన్నికలలో వైసిపి అవినీతి డబ్బును వెదజల్లుతుందని, విధ్వంస పాలన కావాలో, అభివృద్ధి పాలన కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. మైనార్టీ వర్గాలను అన్ని విధాలా ఆదుకుంటామని, గతంలో ఉన్న పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. 4 శాతం రిజర్వేషన్లు కాపాడుతూ అమలు చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు.

అభివృద్ధి కాముకుడు దామచర్ల

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు అభివృద్ధి కాముకుడని నారా చంద్రబాబు నాయుడు కితాబునిచ్చారు. 2014-2018 సంవత్సరాలలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గాన్ని సుమారు రూ.1500 కోట్లతో అభివృద్ధి చేశారని, తాను సహకరించానన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబం గత 30 సంత్సరాలలో ప్రజా సేవలో ఉందన్నారు. వీరిద్దరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

6 నెలల్లో టిడ్కో ఇళ్లు అందజేత

టిడిపి-బిజెపి-జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల కాలంలో 6 వేల టిడ్కో ఇళ్ళు పేదలకు అందజేస్తామని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు తెలిపారు. నియోజకవర్గంలో అవినీతి డబ్బుతో వైసిపి నాయకులు మద్యం, బియ్యం బస్తాలు, డబ్బులు ఇస్తున్నారన్నారు. టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటంతో పాటు అర్హులైన పేదలకు 2 సెంట్ల భూమి, ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికలలో ఎంపి అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనర్ధానరావును అత్యధిక మెజార్టీతో గెలిపంచాలని కోరారు. ప్రజా గళం సభలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజి, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యానం చిన్నయోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, టిడిపి నాయకులు మేడికొండ మోహనరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి, మంత్రి శ్రీనివాసరావు, టిడిపి-బిజెపి-జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

స్ట్రాంగ్ రూముల పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

టంగుటూరు మండలం వల్లూరు రైజ్ కళాశాల వద్ద శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసిన నేపథ్యంలో సోమవారం నాడు ఎన్నికల అనంతరం కళాశాలలో ఈవీఎంలు భద్రపరచే స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించి అక్కడ వాటికి సంబంధించిన భద్రత ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ వెంట అధికారులు ఉన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం చీమకుర్తి గ్రామ రైతులు 1,123 బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 991 బేళ్లను కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 131 బేళ్లను తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.299 పలుకగా అత్యల్ప ధర రూ.205 పలికింది. సరాసరి కిలో ధర రూ.276.92 పలికింది. వేలంలో 19 కంపెనీలు పాల్గొన్నాయి. వేలాన్ని వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ నిర్వహించారు.

నేటితో ప్రచారానికి తెర

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్నారు. బాపట్లలో వైసిపి, టిడిపి అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. ఇక్కడ కూడా వైసిపి నుంచి టిడిపిలోకి జోరుగా వలసలు సాగాయి. చీరాలలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ జరుగుతోంది. అందరు అభ్యర్థులూ ఎన్నికల్లో గెలుపు కోసం ముమ్మర ప్రచారం జరిపారు. నేటిలో ఎన్నికల ప్రచారాల గడుపు ముగియడంతో అభ్యర్థులు ఓట్ల కొనుగోళ్లపై దృష్టి పెట్టారు. తమ నియోజకవర్గాల్లో ఎన్ని ఓట్లు కొనుగోలు చేయాలి అనే విషయమై ఒక అంచనాకు వచ్చిన అభ్యర్థులు శుక్రవారం నుంచి ఓట్ల వేటలో పడ్డారు. సరాసరి ఓటు రేటు రూ2 వేలు పలుకుతోంది. తమ ప్రత్యర్థి ఎక్కువ ఇస్తే ఆ మేరకు తాము కూడా ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లఘిస్తున్న అధికారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఎవరూ కూడా ఏకపక్షంగా వ్యవహరించే పరిస్థితి లేకపోయింది. పార్టీల అభ్యర్థులు కూడా వివాదాల జోలికి వెళ్లకుండా తమ ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 327/2022

Between:-
కెనరా బ్యాంకు, స్వర్ణ బ్రాంచి .....వాది
మరియు
ముద్దన హనుమంతరావు వగైరాలు ....ప్రతివాదులు

To
D1) ముద్దన హనుమంతరావు
S/o లేటు వెంకటేశ్వర్లు, తిమ్మసముద్రం,
నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.16-05-2024న ఉ.10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల మీపరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 16-05-2024

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 328/2022

Between:-
కెనరా బ్యాంకు, స్వర్ణ బ్రాంచి .....వాది
మరియు
ముద్దన హనుమంతరావు వగైరాలు ...ప్రతివాదులు

To
D1) ముద్దన హనుమంతరావు
S/o లేటు వెంకటేశ్వర్లు, తిమ్మసముద్రం,
నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 16-05-2024 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల మీపరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 16-05-2024

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

మంత్రి సురేష్‌కు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-కొండపి

వైసిపితోనే సంక్షేమ పథకాలు సాధ్యమని వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి మంత్రి ఆదిమూలపు సురేష్ కుమార్తె ఆదిమూలపు సిష్టి తెలిపారు. మండల కేంద్రమైన కొండపిలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే కొండపి ఎమ్మెల్యేగా ఆదిమూలపు సురేష్‌ను గెలిపించాలన్నారు. కొండపి నియోజకవర్గంలో గత నాలుగు నెలల కాలంలోనే తమ తండ్రి సురేష్ అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కుల, మత, వర్గాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆదిమూలపు సురేష్, వైసిపి ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, జి.మురళి, బొక్కిసం సుబ్బారావు, బొక్కిసం ఉపేంద్రచౌదరి, రావెళ్ల రాజీవ్‌చౌదరి, రావులపల్లి కోటరాజు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో ప్రచారం నిర్వహిస్తున్న ఆదిమూలపు సిష్టి

శింగరాయకొండలో ప్రచారం నిర్వహిస్తున్న సుప్రజారెడ్డి

శింగరాయకొండ : వైసిపితోనే సంక్షేమ పథకాలు సాధ్యమని ఎపిఎస్ఆర్‌టిసి నెల్లూరు జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజారెడ్డి తెలిపారు. శింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, పొనుగోటివారిపాలెంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. వైసిపి కొండపి ఎమ్మెల్యేగా ఆదిమూలపు సురేష్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వేలాన్ని పరిశీలిస్తున్న ఆర్ఎం లక్ష్మణరావు

వేలం కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-కొండపి

రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని ఒంగోలు ఆర్ఎం ఎం.లక్ష్మణరావు పొగాకు కొనుగోలు వ్యాపారులకు విజ్ఞప్తి చేశాడు. కొండపి పొగాకు వేలం కేంద్రాన్ని శుక్రవారం సదర్శించారు. ఈ సందర్భంగా వేలం తీరు, ధరల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం పొగాకు సాగు సంబంధించిన వివరాలతో కూడిన పుస్తకాలు పీల్డ్ సిబ్బందికి అందజేశారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రతి రైతు ఒకరోజు ముందుగానే బోర్డును సందర్శించి ఎలాంటి గ్రేడులకు ఎలాంటి ధర లభిస్తుందో గ్రహించి ఆ ప్రకారమే పొగాకు బేళ్లను గ్రేడింగ్ వారీగా తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణాదికారి జి.సునీల్‌కుమార్, బోర్డు సిబ్బంది, రైతులు, వివిధ కంపెనీల ప్రతినిదులు తదిలరుఉ పాల్గొన్నారు.

కిలో పొగాకు అత్యధిక ధర రూ. 299

కొండపివేలం కేంద్రానికి కామేపల్లి, పచ్చవ గ్రామాలకు చెందిన రైతులు 1,134 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 943 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 191 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక కిలో రూ.299, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.247.67 పైసలు పలికింది.

వలస ఓటర్ల పేరుతో నాయకుల చేతివాటం

ప్రజాశక్తి-పిసిపల్లి

వలస ఓటర్ల పేరుతో నాయకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వారం రోజులుగా వలస ఓటర్ల జాబితాను తయారు చేశారు. ఆ జాబితాలను నాయకుల వద్దకు తీసుకెళ్లి ఛార్జీల కోసం, ఓటు కోసం డబ్బులు తీసుకున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు పది మంది వలస ఓటర్లు ఉంటే మరో 5 మంది కలిసి లిస్టు తయారు చేసి నాయకుల వద్ద నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. ఇరు పార్టీల నాయకులు ఇదే విధంగా చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో 90 శాతం మంది ఓటర్లు వలస వెళ్లినట్లు కొందరు లిస్టు తయారు చేసి నాయకులకు ఇచ్చారు. దీంతో ఇరుపార్టీల నాయకులు గ్రామాల్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ఎంత మంది వలస వెళ్లారనే విషయాన్ని రహస్యంగా తెలుసుకొని ఆసలు వలస ఓటర్ల లిస్టు బయట పెట్టారు. దీంతో వలస ఓటర్ల తప్పుడు జాబితాలు తయారు చేసిన నాయకులు నోరు వెళ్లబెట్టారు. వలస ఓటర్లతో పేరుతో కొందరు గ్రామ స్థాయి నాయకులు ఈ పాటికే కొంత భారీగా నగదును సొమ్ము చేసుకున్నారు. మరికొందరూ అదే పనిలో ఉన్నారు. ఓ పార్టీ నాయకుడు తన సొంత బృందంతో గ్రామాల్లో వలస ఓటర్లకు కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోగా అసలు విషయం బయట పడింది. ఓటర్లు భోజనాల ఏర్పాటు విషయంలోనూ కొందరు చేతివాటాలను ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. కొద్దిమందికి భోజనాలు పెట్టించి ఎక్కువ పెట్టినట్లుగా లెక్కలు చూపి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులు ప్రచారంలో బిజీగా ఉంటే చోటా మోటా నాయకులు సందించే పనిలో ఉన్నారు.

ప్రభాకర్‌కు ఎమ్మెల్యే స్వామి నివాళి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని తాటాకులపాలెం గ్రామానికి చెందిన నల్లపు కోటయ్య కుమారుడు నల్లపు ప్రభాకర్ మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని టిడిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్తి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి సందర్శించి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నరసారెడ్డి, బ్రహ్మం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే స్వామి

టిడిపితోనే పేదల సంక్షేమం : గొట్టిపాటి

ప్రజాశక్తి-దర్శి

టిడిపితోనే పేదల సంక్షేమం సాధ్యమని టిడిపి కూటమి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దొనకొండ మండల పరిధిలోని మల్లంపేట, బాధాపురం, ఎర్రబాలెం, పి.వెంకటాపురం, కురిచేడు మండల పరిధిలోని బోధనంపాడు, ముండ్లమూరు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టిడిపి మాజీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్‌తో కలిసి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను ఎమ్మెల్యే గెలిపిస్తే గ్రామాల్లోని సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. దొనకొండ, కురిచేడు మండలాలలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నీరు తీసుకొచ్చి దొనకొండను సస్యశ్యామలం చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం చంద్రబాబుకు ఓటేద్దామని తెలిపారు. దర్శి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కోసం అన్ని గ్రామాలలో రోడ్లు, వేసవి కాలంలో తాగునీరు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, నాయకులు నెమలయ్య, కూరపాటి శ్రీను, నాయకులు వల్లభనేని వెంకటస్వామి, వడ్లమూడి చెన్నయ్య, వెంకటాద్రి, పోతిబోవు చెన్నయ్య, గుడిమెట్ల బాలకోటయ్య, మోడీ ఆంజనేయులు, తోట గుండయ్య, వెంకటాపురం సర్పంచి తోట వెంకటేశ్వర్లు, అంకాల మల్లికార్జునరావు, తాండవ సత్య నారాయణ, శోభారాణి, రామాంజనేయులు, మందలపు వెంకటరావు, మేదరమెట్ల వెంకటరావు, కొండలరావు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme CourtWP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union ofIndia &Anr.)

Name and Address of Candidate : **RAVINDRANADH TAGORE GERA**
8-50, DAGGUBADU VILLAGE,
KARAMCHEDU MANDAL
BAPATLA DISTRICT

Name of the Political Party : **INDEPENDENT**
(Independent candidates should write

Name of the Election : **General Elections of Legislative Assembly, Andhra Pradesh State-2024**

Name of the Constituency :**104-PARCHUR ASSEMBLY CONSTUENCY,**

I, Sri. Ravindranadh Tagore GeraS/o Gera Koteswara rao, a candidate for the abovementioned election, declare for public information and following details about my criminalantecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	JFMC, Prchur	1.Cr.No.78/2021 2.Cr.No.120/2021 3.Cr.No.38/2022 4.Cr.No.78/2022 5.Cr.No.161/2023 6.Cr.No.104/2023	Cases are Pending	He was figured as A3, came their abused his daughter and asending moter cycle took her to alre bridge and committed her one hour than Ravindranath tagore took his her house and advise to marry A1.
1.	2nd ADJ Court Ongole	SC. NO .64/2022	Appearance	Pending Case (For examination) Threatening the witneses in pocso case.

Sd./- **(RAVINDRANADH TAGORE GERA)**
104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు తక్కువ వేతనం వస్తే సంబంధిత అధికారును సస్పెండ్ చేస్తామని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి.అర్జున్‌రావు, అసిస్టెంట్ డైరెక్టర్ పాలేటి వెంకటస్వామి తెలిపారు. శింగరాయకొండ, జరుగుమల్లి, టంగుటూరు మండలాలలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు వారీ కూలీరూ.280 తగ్గకుండా చూడాలన్నారు. కూలీలతో మాట్లాడి రోజు వారీ ఎంత వస్తుందని అడిగి తెలుసుకున్నారు. రూ.300 వచ్చే విధంగా పనిచేయించాలని ఉపాధి హామీ పథకం సిబ్బందికి సూచించారు. వేసవి నేపథ్యంలో ఉదయం 6గంటలకే పనులకు హాజరు కావాలని సూచించారు. పని ప్రదేశంలో నీడ, మెడికల్ కిట్లు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒలు సుధాకర్, నాగరాజు, సుభాషిణి. ఇసిలు, టిఎలు, సిఒలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఒ లోకేశ్వరరావు

ఏజెంట్లను పెట్టుకోవాలి : ఆర్ఒ

ప్రజాశక్తి-దర్శి

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే చీఫ్ అభ్యర్థులు ఏజెంట్లను పెట్టుకోవాలని దర్శి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో అభ్యర్థులు, వారి ప్రతినిధులతో లోకేశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఒ మాట్లాడుతూ అభ్యర్థులు తమ చీఫ్ ఏజెంట్లను పెట్టుకోవాలన్నారు. గ్రామాలలో శాంతి యుతంగా వాతావరణంలో పోలింగ్ జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటలవకు ఎన్నికల ప్రచారం ముగించాలన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ ప్రేమ్ కుమార్

పోలీసు కవాతు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను భయ బ్రాంతులకు , ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బి. ప్రేమ్ కుమార్ తెలిపారు. సిఎస్‌పురంలో శుక్రవారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఓటర్లను భయపెడితే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఉగ్ర నరసింహారెడ్డికి మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి -సిఎస్ పురంరూరల్

టిడిపి కూటమి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డికి మద్దతుగా ముస్లిం సోదరులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక డిజి పేట రోడ్ లోని ఈద్గా వద్ద బస్టాండ్, పామూరు రోడ్, శివాలయం వీధి నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్ర బాబు పాలనలో ముస్లింల కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆ పథకాలను తుంగలో తొక్కి ముస్లింలకు అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్లా, షేక్ రజ్జబ్ బాషా, పఠాన్ నాయబ్, ఆర్‌కె.వలి, షేక్ దౌలత్, షేక్ షాను, పఠాన్ ఖాజా, షేక్ మహబూబ్ బాషా, అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : టిడిపి కూటమి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డికి మద్దతుగా ఆయన కుమార్తె ముక్కు ఊహశ్రీ మండల పరిధిలోని కోవిలంపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తమ తండ్రి ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగానూ, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ రజ్జబ్ బాషా, దౌలత్ బాషా, బాలకేశవ రెడ్డి, ఆర్‌కె.వలి, యయాద్రి, రవి, తవ్వ హరి, గురవయ్య, మోహన్ రెడ్డి, మున్నా, దాసరి పెద్ద నారాయణ స్వామి, నన్నసని బ్రదర్స్, షేక్ ఖలీల్, చందలూరి బలాకాశయ్య, వెంకీ యాదవ్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల మంజు భార్గవి, వైసిపి నాయకులు

దద్దాలకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే దద్దాల నారాయణ యాదవ్‌ను సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి మంజు భార్గవి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వైసిపి నాయకులతో కలిసి మండల పరిధిలోని ఏకునాంపురం, చెర్లోపల్లి, తుమ్మకుంట్ల, అరివేముల, జంగంవారిపల్లి, చింతలపాలెం, డీటీపల్లి, ముండ్లపాడు, సిఎస్‌పురం ఎస్‌టికాలనీలో ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే దద్దాల నారాయణ యాదవ్‌ను, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలన్నారు. వారి గెలుపు ద్వారా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే పేదల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. లేకుంటే సంక్షేమ పథకాలు నిలిచి పోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎం.సరితారెడ్డి, పులి లక్ష్మి, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ముత్యాల నారాయణ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, మేకల బాలు, పులి మాల్యాద్రి రెడ్డి, చోడా రవిచంద్రా రెడ్డి, రాధారుక్మిణమ్మ, కత్తులపల్లి రమణారెడ్డి, పులిమి ఆదినారాయణ, కేతనబోయిన శ్రీనివాసులు, పులి రామచంద్ర రెడ్డి, మారంరెడ్డి ఆంజనేయరెడ్డి, కుర్రా జయమ్మ, వీరంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మన్నెపల్లి పెద్దన్న, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

పేదల సంక్షేమమే ధ్యేయం

వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి బూచేపల్లి

ప్రజాశక్తి-కురిచేడు

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైసిపి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నమశ్శివాయపుర అగ్రహారంలో శు క్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి ప్రజల గుండెల్లో స్థిరస్థానం సంపాదించు కున్నట్లు తెలిపారు. తమ కుటుంబం గత 20 సంవత్సరాలుగా దర్శి నియోజక వర్గాన్ని అంటిపెట్టుకొని ప్రజలకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికల్లో తన కుమారుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదర్శించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తన భర్త బూచేపల్లి సుబ్బారెడ్డిని గతంలో దర్శి నియోజక వర్గం నుంచి గతంలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలు తన కుమారుడిని కూడా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ యన్నాబత్తిన సుబ్బయ్య, జడ్‌పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి, మాజీ ఎంపిపి మేరువ సుబ్బారెడ్డి, వైసిపి నాయకుడు మేరువ పిచ్చిరెడ్డి, కురిచేడు సర్పంచి కేశనపల్లి కృష్ణయ్య, కేశనపల్లి నాగేశ్వరరావు, పాతకోట వెంకటరెడ్డి, పాతకోట వెంకటేశ్వం రెడ్డి, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని ఓడించాలి : కాంగ్రెస్

కొండపి : సొంత నియోజక వర్గ అభివృద్ధి గురించి పట్టించుకోని ఆదిమూలపు సురేష్‌ను కొండపిలో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ తెలిపారు. తనకు తొలుత కాంగ్రెస్‌పార్టీ కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ కేటాయించినట్లు తెలిపారు. తాను బి ఫాం కోల్పోవడానికి మంత్రి సురేష్ కారణమని తెలిపారు. సంతనూతలపాడు, యర్రగొండ పాలెం నియోజక వర్గాల్లో ఎమ్మెల్యే గెలుపొంది అక్కడ ఏం అభివృద్ధి పనులు చేశారో చెప్పాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

మాదిగలు వైసిపికి ఓటు వేయాలి

ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మయ్యమాదిగ

ప్రజాశక్తి-దర్శి

మాట్లాడుతున్న బ్రహ్మయ్య మాదిగ

సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలంతా వైసిపికి ఓటు వేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మయ్యమాదిగ తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరులతో బ్రహ్మయ్య మాదిగ మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనార్టీలపై, దళితులపై దాడులు పెరిగినట్లు తెలిపారు. దానికి వ్యతిరేకంగా మైనార్టీ లందరూ, దళితులు, క్రిస్టియన్లు తెలుగుదేశాన్ని, జనసేన, బిజెపిని రాష్ట్రంలో ఓడించా లన్నారు. ఇప్పటికే దేశంలో 2000 చర్చిలను కూల్చి వేసినట్లు తెలిపారు. బిజెపి మళ్లీ అధికారంలోనికి వస్తే మతవాదం అమలు చేస్తారన్నారు. ఎంఆర్‌పిఎస్ మందకృష్ణ మాదిగ చంద్రబాబు నాయుడుకు వంత పడుతూ మాదిగలను తప్పు దారి పట్టిస్తున్నారని తెలిపారు. అలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. మాదిగలందరూ తప్పకుండా దర్శి నియోజకవర్గంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని గెలిపించాలన్నారు. 20 సంవత్సరాలుగా బూచేపల్లి కుటుంబం అన్ని విధాల సేవలందిస్తుందని, దర్శికి వారి యొక్క సేవలు ఎంతో అవసరం అన్నారు. బూచేపల్లి సుబ్బారెడ్డి 2004లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి దర్శి నియోజక వర్గ అభివృద్ధి కృషి చేశారన్నారు. శివప్రసాద్‌రెడ్డి 2009లో ఎమ్మెల్యేగా గెలిచి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. బూచేపల్లి కుటుంబ పేద ప్రజలు, కులమతాలకు అతీతంగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు శివప్రసాద్‌రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు దేవప్రసాద్, జి.ప్రేమకుమార్, భాస్కర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో హనిమిరెడ్డి

వైసిపి పాలనలోనే సంక్షేమం

ప్రజాశక్తి- సంతమాగులూరు

వైసిపి అధికారానికి వచ్చి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి పానెం హనిమిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి మంచి పేరు తెస్తానని అన్నారు. మండలంలోని మిన్నేకల్లు గ్రామంలో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కాలనీల్లో ప్రత్యేక వాహనంలో అభివాదం తెలియజేస్తూ జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. 20ఏళ్లుగా పనిచేస్తున్న ఎంఎల్‌ఎ మండలానికి, గ్రామాలకు ఫలానా పని చేశానని చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాడని అన్నారు. తాను కొత్తవాడైనప్పటికీ ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తాను వచ్చిన నాలుగు నెలల్లోనే 400మందికి పైగా కార్పొరేట్ స్థాయిలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించానని అన్నారు. గ్రామస్థాయిలో రోడ్ల మరమ్మత్తులు, నూతన తారు రోడ్లు, గ్రావెల్ రోడ్లు వేయించానని అన్నారు. సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సహాయం చేశామని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా తనను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. హనిమిరెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ బొల్లినేని రామకృష్ణ, కైపు సుష్మ, విప్పల ముసలారెడ్డి, గూడూరి నాగేశ్వరరావు, శ్రీకృష్ణ, పానకాలు, వెంకటరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహేశ్వరరావు

దళిత ద్రోహి జగన్‌ను ఓడించండి

ప్రజాశక్తి - బాపట్ల

దళితద్రోహి జగన్మోహన్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావు కోరారు. జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు దళితులకు అనేక హామీలు ఇచ్చాడని అన్నారు. వాటిలో ఏ ఒక్కటి నెరవేర్చకుండా దళితులను మోసం చేశాడని ఆరోపించారు. జగన్‌ను ఓడించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త ప్రచార బస్సు యాత్రలో భాగంగా స్థానిక అంబేద్కర్ భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విలువలు, విశ్వసనీయతతో కూడిన రాజకీయాలు చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి విధ్వంస, కక్షపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి ఎస్సీలకు తీరని ద్రోహం చేశారని అన్నారు. పాదయాత్ర సమయంలో దళితవాడల్లో తిరిగి తండ్రి లేని బిడ్డను ఒంటరి వాడిని నమ్మబలికి చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనిద్రోహం చేశారని ఆరోపించారు. సేవక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు మాట్లాడుతూ మైనింగ్, ఇసుక, మద్యం, బియ్యం, గంజాయి మాఫియా తన సామాజిక వర్గానికి, తన అనుచరులకు అప్పజెప్పి రూ.లక్షల కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని అన్నారు. ఆ ధనంతో 2024 ఎన్నికల్లో గెలవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆయా ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టి తాడేపల్లి ప్యాలెస్ నుండి జగన్మోహన్‌రెడ్డిని దళిత వర్గాల ప్రజలు తరిమికొట్టాలన్నారు. సమావేశంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ నాగేశ్వరరావు, రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ జె ఫణీంద్ర కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - మార్కాపురం

కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారానికి వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఇండియా వేదిక కాంగ్రెస్ ఎంఎల్‌ఎ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని, రాష్ట్రాలను నాశనం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. బిజెపి ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు పలుకుతున్న వైసిపి, టిడిపి కూటమికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్, షర్మిలమ్మ, ఈద సుధాకరరెడ్డి ఆశీస్సులతో తాను ఎంఎల్‌ఎగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్ మాట్లాడుతూ బిజెపి పాలనలో అన్ని వర్గాల హక్కులను అణచివేసి మనుగడను విఘాతంలో పడవేస్తున్నారని తెలిపారు. బిజెపి పాలనలో అనేక రకాల ప్రజా వ్యతిరేక చట్టాలు ప్రవేశపెట్టారని అన్నారు. రైతులు, కర్షకులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రకాశం ప్రజల వర ప్రదాయి అయిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే పూర్తి చేసామని ప్రగల్బాలు పలికి ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టారని అన్నారు. కరువుతో అల్లాడుతున్న ప్రజలను వదిలేశారని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేద మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా తోడ్పడుతుందని తెలిపారు. అన్వర్ న్యాయవాదిగా గత 30ఏళ్లుగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. ఎంఎల్‌ఎగా జావిద్ అన్వర్, ఒంగోలు ఎంపిగా ఈదా సుధాకరరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్, ఇండియా వేదిక నాయకులు అందె నాసరయ్య, వి సుదర్శన్, ఖాసిం, రూబెన్, జావిద్ అన్వర్, డి సోమయ్య పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి జావిద్ అన్వర్

టిడిపితోనే బలహీనవర్గాల అభ్యున్నతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి, టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి నక్కా ఆనందబాబు కోరారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని లంక గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గంలో తాను నాలుగో విడత పోటీ చేస్తున్నానని అన్నారు. గత మూడుసార్లు తనపై పోటీ చేసిన వ్యక్తి ఆరు నెలల క్రితం నియోజకవర్గం వదిలి వెళ్లారని గుర్తు చేశారు. తాను నిరంతరం ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పరిస్థితులు బాగుంటే 5వ విడత కూడా తానే పోటీ చేస్తానని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం, రాజధాని నిర్మాణానికి జనసేన, బిజెపి బలపర్చిన చంద్రబాబును గెలిపించుకోవాలని కోరారు. ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేములపల్లి రవి కిరణ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయబాబా, వేములపల్లి జగన్నాథరావు, కనగాల మధుసూదన ప్రసాద్, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, నూతక్కి దినకర బాబు పాల్గొన్నారు.

లంక గ్రామాల్లో ఆనందబాబు ప్రచారం

ఎంపి సురేష్ ద్వారా మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని బాపట్ల ఎంపి నందిగం సురేష్ సందర్శించారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలతో మాట్లాడారు. రోటరీ సేవలను కొనియాడారు. ప్రజల దాహార్తిని తీరుస్తున్న రోటరీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శి నాగబైరు శ్రీనివాసరావు, పంబి సదా నందరెడ్డి, రోటరీ సభ్యులు కోట శ్రీనివాసరావు, తోకల కృష్ణ మోహన్, పాబోలు ఉదయ భాస్కర్, గడ్డిపాటి శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎంపి నందిగం సురేష్

ఆనందబాబు సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లంక గ్రామాల నుండి శుక్రవారం సుమారు 130 కుటుంబాలకుపైగా వైసీపీకి చెందినవారు టిడిపిలో చేరారు. జువ్వలపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నాదెండ్ల నరేంద్ర ఆధ్వర్యంలో వీరంతా ఆనందబాబు సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. గత ఐదేళ్ళుగా వైసిపి నాయకుడిగా ఉన్న నరేంద్ర మంత్రి నాగర్జున అనుచరుడిగా ఉంటూ లంక గ్రామాల్లో వైసీపీకి గట్టిపట్టు సాధించారు. నాగార్జునను మరో ప్రాంతానికి బదిలీ చేయడంతో నరేంద్ర వైసీపీని వీడి టిడిపిలో చేరినట్లుగా ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. నరేంద్ర టిడిపిలో చేరటం పట్ల లంక గ్రామాల్లో టిడిపికి మరింత బలం చేకూరినట్లు టిడిపి నాయకులు వ్యాఖ్యనిస్తున్నారు. ఎన్నికలు సమయం దగ్గర పడటంతో టిడిపిలోకి వైసిపి నుండి వలసలు పెరుగుతుండటంతో ఆ పార్టీ నాయకుల్లో ఆందోళన నెలకొంది. టిడిపి అధికారానికి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్లు, రూ.4వేలు వృద్ధాప్య, రూ.6వేలు దివ్యాంగులకు పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలకు నెలకు రూ.1500ఇవ్వనున్నట్లుఉ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేములపల్లి రవి కిరణ్, జగన్నాథరావు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో ఆనందబాబు

గృహపకరణాలు అందిస్తున్న రెడ్ క్రాస్ ప్రతినిధులు

బాధితునికి రెడ్ క్రాస్ సహకారం

ప్రజాశక్తి - బాపట్ల

అగ్ని ప్రమాదాల పట్ల అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని రెడ్ సొసైటీ జిల్లా కార్యదర్శి బిఎస్ నారాయణ భట్టు తెలిపారు. పట్టణంలోని ఉప్పరపాలెంలో విద్యుత్ ఘాతంతో జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమై నిరాశ్రయులైన ఉప్పాల రాంబాబు కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కిచెన్ సెట్టు, టార్పాలిన్, హైజీన్ కిట్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి టి ప్రసాదరెడ్డి, విపత్తుల నిర్వహణ సభ్యులు సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

కొర్రపాటి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

నాటక రంగ ఘనాపాటి కొర్రపాటి

ప్రజాశక్తి - బాపట్ల

ఆధునిక తెలుగు నాటక రంగానికి నూతన సొగసులు దిద్దిన వారిలో కొర్రపాటి గంగాధరరావు ప్రముఖులని సాహితీ భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అన్నారు. కొర్రపాటి గంగాధరరావు 102వ జయంతి సందర్భంగా సాహితీ భారతి ఆయన చిత్రపటానికి పూలు మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. నరసింహవర్మ మాట్లాడుతూ కొర్రపాటి 130కిపైగా నాటకాలు, 20నవలలు, 7 కథలు నాటక రంగంపై 65వ్యాసాలు రచించిన ఘనాపాటి కొర్రపాటి గంగాధరరావు అన్నారు. కళావని అనే నాటక సంస్థను స్థాపించారని అన్నారు. యథా ప్రజా తథారాజ, కమల, రాగశోభిత వంటి నాట కాలు, భోధిశ్రీ, లంబాడోళ్ళ రాందాసు నవలలు రచించారని అన్నారు. కార్యక్రమంలో మరి మాల్యాద్రిరావు, ఆదమ్ షఫీ, సంగాని ఏడుకొండలు, వూడా శివశంకర ప్రసాద్, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి పాల్గొన్నారు.

హనిమిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన దళితల

హనిమిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక దళిత కాలనీ మద్దయ్య ముఠా, చలమయ్య ముఠాలకు చెందిన 50 కుటుంబాలు వైసిపి అభ్యర్థి హనిమిరెడ్డి సమక్షంలో వైసీపీలో శుక్రవారం చేరారు. వైసిపి నాయకులు రావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీరికి హనిమిరెడ్డి వైసీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాలపర్తి సురేష్ (బ్యాంకు), పాలపర్తి రాజేష్, పాలపర్తి ఓజ, పాలపర్తి ప్రేమయ్య, దేవరాజ్, పాలపర్తి ఏసుబాబు, పాలపర్తి అమర్ బాబు, సౌలు, నాని పాల్గొన్నారు.

సార్వత్రిక సమరం

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ భాష

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈనెల 13న జరుగనున్న ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు కలెక్టర్ రంజిత్ భాష పేర్కొన్నారు. ఈపాటికే గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూము, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించాలని సూచించారు. వెబ్ కాస్టింగ్ వీడియో గ్రాఫర్లలో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద సూక్ష్మ పరిశీలతలను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్ఓ వి వసంతారాయుడు, తహశీల్దారు ఐ మునిలక్ష్మి, ఎంఇఒ దేవరాజ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పఠాన్ రాజేష్

నరేంద్రవర్మను గెలిపించండి

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి కుటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మను గెలిపించాలని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ రాజేష్ కోరారు. స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ముస్లిం హక్కుల పరిరక్షణకు పాటుపడిందని అన్నారు. ముస్లిం మైనారిటీలకు వైసిపి ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో దులహన్ పథకం, షాది తోఫా వంటి వాటిని వైసిపి తీసివేయడం ఎంతో హేయమైన చర్యని ఆరోపించారు. ప్రతి ఏటా మౌజన్లకు, ఇమామ్లకు రంజాన్ తోఫా కింద రూ.4వేలు నరేంద్రవర్మ ఇస్తున్నట్లు తెలిపారు. ముస్లిం మైనారిటీలు ఈనెల 13న జరిగే ఎన్నికల్లో నరేంద్రవర్మకు ఓటు వేసి సహకరించాలని కోరారు. సమావేశంలో మౌలా బేగ్, తాజుద్దీన్, పీరా సాహెబ్, కరిముల్లా, బాషా పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో నరేంద్ర వర్మ

వర్మ సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వెగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్నంవారిపాలెంకు చెందిన 60మంది టిడిపిలో శుక్రవారం చేరారు. వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి గెలుపుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ చీరాల గోవర్ధనరెడ్డి, పరిశీలకులు శివ సాంబిరెడ్డి పాల్గొన్నారు. టిడిపిని గెలిపించేందుకు ఐక్యంగా కృషి చేయాలని కోరారు.

దళితులు, గిరిజనులను దగా చేసిన జగన్

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆరోపణలు

ప్రజాశక్తి -పంగులూరు

దళిత గిరిజన ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్ల కాలంలో దళిత, గిరిజనులను దగా చేశాడని, వారిని నిలువునా మోసం చేశాడని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. ముప్పవరంలోని ఎస్టీ కాలనీలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు, సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. జగ్జీవనజ్యోతి పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ వినియోగం వరకు ఉచితమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక కొందరికేనంటూ ఎడాపెడా చార్జీల భారం మోపుతూ జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన 27 దళిత పథకాలు రద్దు చేశాడని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక అమలు అవుతున్న అనేక పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. టిడిపి హయాంలో అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఎస్‌సి విద్యార్థులను విదేశాలు పంపి చదివించినట్లు గుర్తు చేశారు. అంబేద్కర్ పేరు తీసి జగనన్న విదేశీ విద్యని పేరు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విద్యోన్నతి, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలన్నీ తుంగలో తొక్కాడని అన్నారు. దళిత విద్యార్థులకు కార్పొరేట్ చదువులు అందే విధంగా రూపొందించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేశారని పేర్కఒన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

రాంబాబు సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - మార్కాపురం

సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంటే నమ్మకమని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని అమలు చేసిన గొప్ప నేతని మార్కాపురం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. పట్టణంలోని జవహర్ నగర్‌లోని ఎంఎల్ఎ అన్నా కార్యాలయంలో దరిమడుగుకు చెందిన మాజీ జడ్పీటీసీ జవ్వాజి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసిపిలో చేరారు. కార్యక్రమంలో మార్కాపురం ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వైసిపిలో చేరారు. వైసిపి మండువ మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైసీపీలో చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఒంగోలు ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు

జగన్ ఇచ్చిన హామీలు అమలు చేశాడా?

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని రామకృష్ణాపురం కాలనీలో టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవి కుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను గెలిపించాలని కోరారు. చెప్పిన మాట తప్పితే ఓటు వేయవద్దని చెబుతున్నానని పదే పదే మైకులు ముందు ఊదరగొట్టే జగన్‌రెడ్డి మద్యపాన నిషేదం చేసిన తరువాతే ఓట్లు అడుగుతానని హామీనిచ్చిన జగన్ చేశాడా? ప్రత్యేక హెూదా వచ్చిందా? సీపీఎస్ రద్దు చేశాడా? కరెంట్ చార్జీలు తగ్గించాడా? ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేశాడా? ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేశాడా? బీసీలకు రాజకీయపరమైన రిజర్వేషన్ కల్పించాడా? జాబ్ క్యాలెండర్ విడుదల చేశాడా? డీఎస్సీ విడుదల చేశాడా? అని ప్రశ్నించారు. 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచాడని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి రవికుమార్

కాంగ్రెస్ అధికారానికి వస్తేనే ప్రజాస్వామ్యరక్షణ

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - రేపల్లె

అవినీతి రహిత పాలనే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. దేశాన్ని అన్ని విధాల అధోగతి పాలు చేసిన బిజెపిని గద్దె దించాలని అన్నారు. తాము అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటకు తెస్తామని అన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పారు. అవినీతిని అరికడతామని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ చెప్పిన మాటలన్నీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గడిచిన పదేళ్లలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూలిపోయిందని అన్నారు. రైతుల ఆదాయాలు రెట్టింపు కాకపోగా రైతుల ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వైసిసి, ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేన ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతిలో కీలుబొమ్మలయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ కుల, మతాలకు అతీతంగా పనిచేస్తుందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను బిజెపి అణగదొక్కుతోందని అన్నారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు

అశోక్‌బాబు సమక్షంలో వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రంలో భట్టిప్రోలు పంచాయతీ పాలకవర్గ సభ్యులు కట్ట మల్లేశ్వరి నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి, జనసేనకు చెందిన పలువురు శుక్రవారం వైసిపిలో చేరారు. వీరికి వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంక్షేమ పాలన, అభివృద్ధి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైసీపీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈపాటికే అమలు జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి ముందుకు కొనసాగడానికి జగన్మోహన్ రెడ్డిని మరోసారి సిఎంగా గెలిపించుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.

వైసీపీలో చేరిన వారితో అశోక్ బాబు

రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి నరేంద్ర వర్మ, మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని సూర్యలంక రోడ్డులో ఇండియన్ గ్యాస్ గిడ్డంగి నుండి పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రచార రథంపై నరేంద్రవర్మ, అన్నం సతీష్ ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఎంఎల్ఎగా వేగేశన నరేంద్రవర్మ, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో టిడిపి ఉమ్మడి కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు. తాము అధికారానికి వచ్చిన వెంటనే రూ.4వేలు పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో మాజీ ఎంఎల్ఎ చీరాల గోవర్ధన్‌రెడ్డి, ప్రాస మణి, జనసేన నాయకుడు శివన్నారాయణ, మాజీ చైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరేంద్ర వర్మ, సతీష్ ప్రభాకర్

సార్వత్రిక సమరం

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి : మాగుంట

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి. టిడిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. స్థానిక సాయి శ్రీనివాస కల్యాణ మండం వద్ద నుంచి పాకల రోడ్డు, ఆర్‌టిసి బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా కందుకూరు రోడ్డు వరకూ రోడ్‌షో సాగింది. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామిరెడ్డి ఈ ప్రాంతంలో ఫ్యాక్టరీ నిర్మించి అనేక మందికి ఉపాధి కల్పించారన్నారు. డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని దాన్ని అంతం చేసేందుకు ప్రతి టిడిపి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, మించల బ్రహ్మయ్య, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, నేలపాటి బాల శంకర్, ముళ్ళపూడి సత్యనారాయణ, కనిగిరి వెంకటేశ్వర్లు వేల్పుల వెంకటరావు, కూనపు రెడ్డి వెంకట సుబ్బారావు, ఇమ్మడిశెట్టి రామారావు, సుదర్శి చంటి, గొల్లమూడి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

దొడ్డ మహీధర్‌రెడ్డి టిడిపిలో చేరిక

మూలగుంటపాడు పంచాయతీ వార్డు మెంబర్, వైసిపి యువనాయకుడు దొడ్డ మహీధర్‌రెడ్డి టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో ఆయన పార్టీలో చేరాడు. దామచర్ల సత్య మహీధర్‌రెడ్డి రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా శింగరాయకొండ సుందనగర్ చెందిన వైసిపి మహిళా నాయకురాలు ఇండ్ల సుజాత టిడిపిలో చేరారు.

రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

టంగుటూరు : తమ కుటుంబం పట్ల ప్రజలు చూపుతునన అభిమానానికి మాగుంట కుటుంబం ఎల్లప్పుడూ కతజ్ఞతగా ఉంటుందని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. టంగుటూరులో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు స్వగహంలో కొండపి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ తమ లాంటి నాయకులు అటు, ఇటు పార్టీలు మారారే తప్ప.. కార్యకర్తలు ఎవరూ మారలేదని తెలిపారు. టిడిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివద్ధిని పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల ప్రతీకారాలు, విద్వేషాలు, టిడిపి నాయకులను ఆర్థికంగా దెబ్బతీసేందుకు వారి వ్యాపారాలను జగన్ రెడ్డి టార్గెట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు మాట్లాడుతూ నియోజకవర్గ నాయకులందరూ ఐకమత్యంతో పనిచేసి ఒంగోలు పార్లమెంటు స్థానానికి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండపనేని అచ్యుత్ కుమార్, మాగుంట నిఖిల్ రెడ్డి, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి ధర్నాసి బ్రహ్మానందం, టిడిపి పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, మహిళా నాయకులు రాయపాటి సీతమ్మ, రామారావు సోదరులు పోతుల నరసింహారావు, రాజేంద్రప్రసాద్, కొమ్మినేని వెంకట్రావు, కసుకుర్తి శ్రీధర్, చిడిపోతు వెంకటేశ్వర్లు, వెంకట్రావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

మండల పరిధిలోని కాకుటూరువారిపాలెం సర్పంచి ప్రతినిధి కొమ్మినేని వెంకట్రావు ఆధ్వర్యంలో గ్రామ మాజీ ఉపసర్పంచి గుడిపూడి రవీంద్రబాబు, మాజీ ఎంపీటీసీ పైడి సింగమ్మ, మన్నం రాము, రవీంద్రబాబు తదితరులు టిడిపిలో చేరారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా కొండపి నియోజకవర్గ పరిధిలోని దావగూడూరు గ్రామానికి చెందిన పలువురు ఎంపీ మాగుంట సమక్షంలో టిడిపిలో చేరారు.

వైసిపిలో చేరిన వారితో మంత్రి సురేష్

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదిఆంధ్ర కాలనీకి చెందిన పలువురు వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జంగిలి సుభాష్, రేణమాల ప్రేమకుమార్, జడ ఆదేయ్య, రేణమాల జయరావు, కోటా శివ, పరుసు చందు, ఎండ్లూరి రోహిత్, మేడిద ప్రతాప్, ఎండ్లూరి యశ్వంత్, రేణుమాల అజయ, కత్తి ఎజ్రా, రేణమాల రాజేష్, పందిటి నవీన్, రేణమాల జాలయ్య, గౌడు, డేవిడ్, పల్లెపాటి జీవన్, పరుసు చరణ్, గాలి అభిలాష్, వంకాయలపాటి ఏసు, రేణమాల రాకేష్, వంకాయలపాటి రిత్విక్, రేణుమల ఏసేబు, ఈతముక్కల ఆనంద్, తగరం నాగార్జున, ఊరుపల్లి సామ్సన్, బద్దిపూడి నరేష్, ఎండ్లూరి కోటేశ్వరరావు, గౌడ్, ప్రేమ్‌కుమార్, రేణుమాల జీవన్, రేణమాల రాఖీ, కేశవరపు కష్ణారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయకుమార్

అత్యధిక మెజార్టీతో గెలుస్తా : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

సార్వత్రిక ఎన్నికల్లో తాను అత్యధిక మెజార్టీతో గెలుస్తానని వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని తెలిపారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి అవుతారన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసాలు, హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను వాలంటీరు వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. దర్శి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా కృషి చేస్తామని తెలిపారు. వెలలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెలు పూర్తి అయితే దొనకొండకు సాగునీరు, తాగునీరు వస్తాయన్నారు. తాళ్లూరు మండలంలో బూచేపల్లి సుబ్బారెడ్డి రిజర్వాయర్ పూర్తి చేసి ప్రజలందరికీ తాగునీరు, సాగునీరు అందిస్తామన్నారు. దర్శి నియోజకవర్గంలో ఎప్పుడూ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయన్నారు. ప్రస్తుతం నరసరావుపేట నుంచి వచ్చిన అభ్యర్థి 150 మందిని నియోజకవర్గంలో దించి ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తున్నట్లు తెలిపారు. కడియాల రమేష్ అనే వ్యక్తిపై నాలుగు కేసులు, సెక్షన్ 307 ఉందన్నారు. ఇక్కడ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగాలంటే వారిని పోలీసులు ఇక్కడ నుంచి పంపించి వేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ముండ్లమూరు జెసిఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మితంజిరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, మాజీ ఎంపిపి ఇతర దేవదానం. వెంగల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

గ్రామాల్లో ప్రచారం

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వైసిపి దర్శి నియోజక అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అబ్బాయిపాలెం, ఉయ్యాలవాడ గ్రామాలలో పచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కషి చేస్తానన్నారు. అన్ని గ్రామాలు అభివద్ధి చెందాలంటే వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, నాయకులు వీరారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, మురళీమోహన్ పాల్గొన్నారు.

బిజెపిని గద్దెదించాలి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుమర్తి సుధాకర్‌రావు

ప్రజాశక్తి-కొండపి

దేశాన్ని అన్ని విధాలుగా అధోగతి పాలు చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి పసుమర్తి సుధాకర్‌రావు తెలిపారు. మర్రిపూడి మండలంలోని పలు గ్రామాలు, కొండపి మండల పరిధిలోని అనకర్లపూడి, నెన్నూరుపాడు, మూగచింతల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి బ్యాలెట్ నమూనా పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సుధాకర్‌రావు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూలిపోయినట్లు తెలిపారు. రైతుల ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి మోసం చేసిన బిజెపిని ఓడించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుదాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు, మండల అధ్యక్షుడు మాల కొండయ్య, తూగుట్ల శ్రీనివాస రెడ్డి, పెద్ద శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

కొండపిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మద్దిపాడు : ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, నాయకులు కనపర్తి సుబ్బారావు తెలిపారు. మద్దిపాడులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంతనూలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి పాలపర్తి విజయ్ రాజును, బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జెడి శీలంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ తిరిగి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, కాశిం, శ్రీను, కాకుమాను సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుబ్బారావు పాల్గొన్నారు.

మద్దిపాడులో నాయకుల ప్రచారం

ఎన్నికల్లో ఆదరించండి : బిఎన్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ తెలిపారు. మండల పరిధిలోని చవటపాలెం ,అమ్మనబ్రోలు, ఉప్పుగుండూరు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో పేదలకు ఎంతో కలుగుతుందన్నారు. రాష్ట్రాభివద్ధి టిడిపి తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామిని బాల, నాయకులు తేళ్ళ మనోజ్ ,గుమ్మడి సాయిబాబా, సెల్వం, దొడ్డా సీతారామయ్య, శ్రీను, రాజా, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో విజయకుమార్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని ఆర్ఎల్‌పురం, పులికొండ గ్రామాలకు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే, టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి విజయకుమార్ సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేరారు. ఆర్ఎల్‌పురానికి చెందిన పలువురు పమిడి సురేష్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. పులికొండకు చెందిన పలువురు బెల్లం లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పమిడి సురేష్‌బాబు,యడ్లపల్లి రామబ్రహ్మం, పమిడి రంగయ్య, పమిడి తిరుపాలు, జి.రాఘవరావు, వేల్పుల శ్రీను, రావిపాటి రాంబాబు,పమిడి సుబ్బారావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హనిమిరెడ్డి

వైసీపీని గెలిపించండి

ప్రజాశక్తి - పంగులూరు

రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని వైసిపి అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి కోరారు. మండలంలోని బూదవాడలో ఆయన ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. గత ఐదేళ్లుగా సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజలకు అండగా నిలిచిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కుల, మత, పార్టీలకు అతీతంగా, అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు పేదల ఇళ్ల వద్దకే వైసీపీ ప్రభుత్వం చేర్చిందని అన్నారు. మరోసారి వైసీపీని ఆదరించి ఎంఎల్ఎగా తనను, ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. టిడిపికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలతో పాటు అనేక పథకాలను తీసుకొచ్చి మరింత మేలు చేసే అవకాశం ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గాదే బ్రహ్మారెడ్డి, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ కోన రఘుపతి

పేదల అభివృద్ధికే వైసీపీ మేనిఫెస్టో

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని సత్యవతిపేట నుండి వైసిపి అభ్యర్థి కోన రఘుపతి శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో నమ్మశక్యంగా ఉందని అన్నారు. ఖచ్చితంగా అమలు చేసి తీరుతారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, మధ్య తరగతి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆలోచన చేశారని అన్నారు. ప్రతి ఒక్కరు మీకు వచ్చిన పథకాలను బట్టి మీ ఓటును వేయాలని కోరారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ అనంత వర్మరాజు, ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్, నల్లమోతు వారిపాలెం సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మంత్రి ఆదిమూలపు సురేష్

కూటమి వస్తే ప్రజలకు అన్నీ కష్టాలే

ప్రజాశక్తి - శింగరాయకొండ

చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రజలకు అన్ని కష్టాలేనని, అదే జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని కొండేపి వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. టంగుటూరు మండలం లక్ష్మన్నపేట, పొందూరు గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబుతో వచ్చే కూటమి అధికారంలోకి వస్తే ఆంధ్ర ప్రజలకు కష్టాలు తప్పవని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. గ్రామంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

నోట్లు పంచారు... మద్యంలో ముంచారు...

ఓటుకు నోటుతో కిటకిటలాడుతున్న మద్యం దుకాణాలు

ప్రజాశక్తి - పొదిలి

రెండు నెలలుగా జరుగుతున్న ఎన్నికల కోలాహలం చివరి దశకు చేరింది. మరో 48 గంటల్లో పోలింగ్ కేంద్రాలకు బారులు తీరాల్సిన ఓటర్లు ముందుగా మద్యం దుకాణాల వద్ద క్యూ కట్టారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లకు నగదు పంపిణీ గురువారం పూర్తి చేశారు. ఆ నగదును మందుబాబులు మద్యం దుకాణాల్లో సమర్పించు కుంటున్నారు. ఈనెల 13న సోమవారం ఎన్నికలు జరగ నున్న నేపథ్యంలో బుధ, గురు వారాల్లో వైసీపీ, టీడీపీ నాయకులు ఓటుకు నోట్లు ఇచ్చేశారు. అధికార పార్టీ ఓటుకు రూ.2వేలు, టిడిపి రూ.1500 చొప్పున పంపిణీ చేసినట్లు ఓటర్లు బహిరంగంగానే చర్చిస్తున్నారు. ఆ డబ్బుతో ఓటర్లు మద్యం మత్తులో మునిగి తేలుతున్నారు. అధికార పార్టీ సిద్ధం అంటూ భారీ బహిరంగ సభలు నిర్వహించింది. రూ.కోట్ల నిధులు ఖర్చుపెట్టారు. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నుండి ఓటుకు రూ.3500చొప్పున ఒక్కొక్క ఇంట్లో కనీస రూ.7వేల నుంచి రూ.15వేల వరకు చేరాయి. తమకు పడవనుకున్న ప్రత్యర్థి ఓటర్లకు నగదు పంపిణీ చేయలేదని ఓటర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ బూతుల వారీగా ఎంపీ, ఎంఎల్ఎ మనుషుల పర్యవేక్షణలో అక్కడి స్థానిక కార్యకర్తలు పంపిణీ చేశారు. వాలంటీర్లను హడావిడిగా రాజీనామాలు చేయించినప్పటికీ వాళ్లతో పంపిణీ చేయించలేదు. అయితే ప్రతి వార్డులో ఇంటింటికి వెళ్లి ఓటరు మనోగతాన్ని అంచనా వేసుకునేందుకు ఉపయోగించుకున్నట్లు ప్రచారం జరిగింది. డబ్బు పంపిణీ సందర్భంగా ఏ పార్టీకి చెందిన వారో ఓటర్లను గుర్తించేందుకు వాలంటీర్లను ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంఎల్ఎగా పోటీ చేసే అభ్యర్థి రూ.40లక్షలు, ఎంపిగా పోటీ చేసే అభ్యర్థి రూ.90 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలని ఎన్నికల కమిషన్ నిబంధనలు విధించింది. అయితే నేడు అభ్యర్థులు చేస్తున్న ఖర్చు రూ.కోట్లలో ఉండటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది. ఒక్కసారి ఎంఎల్ఎ అయితే నాలుగు తరాలకు సరిపడా సంపద పోగేసుకుంటున్నారు. అవినీతి అక్రమాలతో పాటు సహజ వనరులను దోపిడీ చేస్తున్నారు. ప్రకృతి వనరులైన ఇసుక, భూములు, వాగులు, వంకలు ఆక్రమించుకొని అడ్డగోలుగా అక్రమాలు చేస్తున్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు తాయిలాలు ఇచ్చి అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రజలకు చెందాల్సిన ప్రకృతి వనరులు దోచేస్తున్నారు. 2019తో పోలిస్తే ప్రస్తుత ఎన్నికలు మరింత ఖరీదుగా మారాయి. ఒక ఎంపి అభ్యర్థి మొదటి రెండు నెలలుగా మండలాల వారీగా ఆత్మీయ సమ్మేళనాల పేరుతో చికెన్, మటన్, చేపలు, పలావులు, మద్యానికి రూ.కోట్లు ఖర్చు పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. పొదిలి కేంద్రంగా రిటైర్డ్ పోలీస్ ఉద్యోగులతో ఆయన ఒక ప్రైవేటు సైన్యాన్ని నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రచారంలో మాత్రం తాను నిరుపేదనని, ఎటువంటి వ్యాపారాలు చేయడం లేదని, నిష్పక్షపాతినని తనకు తానే ధ్రువీకరించుకున్నారు. ఆయన అభ్యర్థిగా వచ్చిన నెల రోజులపాటు ప్రతి రోజు 20నుండి 30క్వింటాళ్ళ చొప్పున మాంసం వివిధ మండలాలకు సరఫరా చేశారు. నెలరోజులపాటు ఆత్మీయ విందులు ఇచ్చేందుకు కేవలం మటన్ కొనుగోలుకు రూ.2కోట్లు ఖర్చు చేశాడనే అంచనా వేస్తున్నారు. ఇతర భోజనాల ఖర్చులకు రూ.5కోట్లకుపైగా ఖర్చు చేసినట్లు ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. వాలంటీర్లు, నాయకులను మచ్చిక చేసుకునేందుకు మరి కొన్ని కోట్లు ఖర్చు చేసి ఉంటారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామ స్థాయి నుండి నాయకుల సామర్థ్యాన్ని బట్టి రూ.10వేల నుండి రూ.50వేల వరకు బహుమతులు ఇచ్చారని ప్రచారం ఉంది. అభ్యర్థుల ఖర్చులు కోట్లలో ఉంటున్నప్పటికీ ఎన్నికల కమిషన్ పరిశీలకులకు కనిపించకపోడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఖర్చుల నియంత్రణపై ఎన్నికల కమిషన్ నిబంధనలు ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదనే ఆరోపణలకు ఎన్నికల అధికారులే సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మద్యం దుకాణం వద్ద బారులు తీసిన మందుబాబులు

ఆత్మీయ విందులు ఇచ్చేందుకు సిద్ధం చేసిన మటన్

డాక్టర్ గణేష్‌ను గెలిపించాలి

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి - నగరం

వైసిపి ఎంఎల్ఎగా డాక్టర్ ఈవూరి గణేష్‌కు ప్రజలు అందరూ మద్దతునిచ్చి గెలిపించాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కోరారు. ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ఆధ్వర్యంలో మండలంలోని తాడివాకవారిపాలెం, దాసరిపాలెం, మీసాలవారిపాలెం, ఈదుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం గత ఐదేళ్లలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని అన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలను నేరుగా ప్రజలకు చేర్చారని అన్నారు. ఆ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి సిఎం కావాలని కోరారు. డాక్టర్ గణేష్ మాట్లాడుతూ తాను గత 30ఏళ్ల నుంచి ఎంతో మంది పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించానని అన్నారు. తనను గెలిపిస్తే తన ఆస్పటల్ నందు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ అడప శేషు, సర్పంచులు తాడివాక అనిల్ కుమార్, చింతల పవన్ కుమార్, చింతల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి నిజాంపట్నం కోటేశ్వరావు, ఎంపీటీసీ నొక్క బాపనయ్య పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మోపిదేవి వెంకటరమణరావు

అక్రమ లింగ నిర్ధారణకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి బాపట్ల

ప్రయివేటు ఆసుపత్రుల్లో స్కానింగ్ పరీక్షల ద్వారా లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఎస్ విజయమ్మ హెచ్చరించారు. పట్టణంలోని వివిధ ప్రైవేటు వైద్యశాలలను ఆమె శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రయివేటు ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చాటు మాటుగా లింగ నిర్ధారణ చేయించి ఆడపిల్లని తేలితే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆ సంస్కృతిని సమూలంగా రూపుమా పేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చిందన అన్నారు. స్కానింగ్ సెంటర్లు తప్పని సరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు.

ప్రైవేట్ ఆస్పత్రిలో తనిఖీలు చేస్తున్న విజయమ్మ

ఎన్నికల నిబంధనలు పాటించాలి

సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజాశక్తి - మార్కాపురం

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సూచించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ ఏజెంట్లను నిబంధనల మేరకే నియమించుకోవాలని అన్నారు. ఏజెంట్‌కు సంబంధించిన సమాచారం అధికారులకు తెలిపారు. అభ్యర్థులకు అనుమతి ఇచ్చిన వాహనాల్లో నలుగురికి మించి ప్రయాణించ కూడదని అన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ఎలాంటి డ్రోన్ కెమెరాలు ఉపయోగించకూడదని అన్నారు. పోలింగ్ కేంద్రానికి 200మీటర్ల దూరంలో మాత్రమే రాజకీయ పార్టీలు టెంట్లు వేసుకోవాలని అన్నారు. ఒక్కో టెంట్లో ఒక టేబుల్, రెండు కుర్చీలు మాత్రమే ఉండాలని అన్నారు. అక్కడ స్లిప్పులు ఇచ్చేవారి వివరాలు కూడా ఎన్నికల అధికారులకు తెలపాలని సూచించారు. ఎన్నికల నిబంధనల అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

మూడు రాజధానులు జగన్ కుట్ర

ప్రజాశక్తి - పర్చూరు

రానున్న ఎన్నికలతో ప్రజా క్షేత్రంలో రాజకీయ ముఖచిత్రం మారుతుందని సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాదిగాని గురునాథం పేర్కొన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా శుక్రవారం పర్చూరు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్ మూడు రాజధానుల కుట్ర చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. పథకాలకు రూ.4లక్షల కోట్లు పంపిణీ చేస్తే అప్పు చేసిన వాటిలో మిగిలిన రూ.8లక్షల కోట్లు ఏమైనాయని ప్రశ్నించారు. విషపు రాతలతో చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజా కూమిటీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు సంపద సృష్టించి పథకాలు అమలు చేస్తారని అన్నారు. ఎంఎల్ఎగా ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఎల్డీఎఫ్ రాష్ట్ర ప్రతినిధి మాదిగాని తరుణ్, అంబేద్కర్ యువజన నాయకులు నలిగల కిషోర్, టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఇండ్ల శ్రీనివాసరావు,పాలపర్తి శ్రీనివాసరావు, రాచూరి కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాదిగాని గురునాదం

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా: ఎరిక్షన్‌బాబు

అభిమానులకులకు అభివాదం చేస్తున్న ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపిస్తే యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. కూటమి ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డితో కలిసి శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వైసీపీ కంచుకోటగా ఉన్న వైపాలెం నియోజకవర్గంలో పచ్చ జెండా ఎగుర వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పేదలు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ నేపథ్యంలో టిడిపిని గెలిపించుకొని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబం ప్రకాశం జిల్లాకు సేవ చేయడంలో 30 ఏళ్లుగా ముందుందన్నారు. ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి మాగుంట శ్రీనివాసులురెడ్డిని, యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి బోడా చెన్న వీరయ్య, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూనాయక్, కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, పాలడుగు వెంకట కోటయ్య, శ్రీశైలపతి నాయుడు, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, చెవుల అంజయ్య, వెంకట్రావు గౌడ్, చేదూరి కిశోర్, కె భాస్కర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థిని గెలిపించండి

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజేష్‌రాజ్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఈ నెల 13న జరుగు ఎన్నికల్లో వామపక్షాలు బలపర్చిన సంతనూతలపాడు నియోజకవర్గ ఇండియా వేదిక అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజ్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు షేక్ మాబు ప్రజలను కోరారు. ఇండియా కూటమి అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాబు మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలైన టీడీపీ జనసేన పార్టీలను, దాని తొత్తుగా వ్యవహరిస్తున్న వైసీపీలను చిత్తుగా ఓడించాలని కోరారు. మన రాష్ట్రానికి బీజేపీ తీరని ద్రోహం చేసిందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు పట్టీపట్టనట్లు వ్యవహరించాయని విమర్శించారు. పోరాడి సాధించిన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తుంటే ఆ మూడు పార్టీలు బీజేపీకే మద్దతివ్వడం రాష్ట్ర ప్రజలకు తీవ్ర ద్రోహం చేసినట్లేనన్నారు. దేశాన్ని మతోన్మాద శక్తుల నుంచి బయట పడేయాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఇండియా వేదిక కాంగ్రెసు అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండలంలోని సంతనూతలపాడు, గంగవరం, గుమ్మళంపాడు, ఎనికపాడు, మైనంపాడు, ఎండ్లూరు, పేర్నమిట్ట తదితర గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇండియా వేదిక కాంగ్రెసు అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్, సీపీఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, అబ్బూరి వెంకటేశ్వర్లు, కిలారి పెద్దబ్బాయి, షేక్ మస్తాన్, కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు దుంపా యలమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బలగాలతో కవాతు

కవాతులో పాల్గొన్న పోలీసులు

ప్రజాశక్తి-చీరాల

ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని ఒకటో పట్టణ సీఐ శేషగిరిరావు అన్నారు. సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడేందుకు జిల్లా ఎస్పీ వకూల్ జిందాల్ ఆదేశాల మేరకు శుక్రవారం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ట్రైనీ ఐపిఎస్ అధికారులు వికాస్ మీనా, వికాస్ యాదవ్, శివం బృందం చీరాల సబ్ డివిజన్ పోలీస్ అధికారి బేతపూడి ప్రసాద్ సూచన మేరకు బిఎస్ఎఫ్ సిబ్బందితో పట్టణంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 13న జరగబోయే సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కవాతు పట్టణంలోని అంబేద్కర్ భవనం నుంచి ప్రారంభమై గడియార స్తంభం సెంటర్, కూరగాయల మార్కెట్, ఎంజీసీ క్లాత్ మార్కెట్, రైల్వే స్టేషన్ మీదుగా సాగింది. జరగబోయే ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ కవాతులో పోలీసు బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **BALAJI YADAM,**
H.No: 10-9-29-2, VNR STREET,
PERALA,CHIRALA(M)BAPATLA (DIST)

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**

Name of the Election : **General Elections of Legislative Asseembly, Andhra Pradesh State-2024**

Name of the Constituency : **104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.**

I, Sri. BALAJI YADAM S/O CHINAROSAIAH YADAM (Late), a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents..

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	Addl JCJ, Court, Chirala	FIR.No. 224/2020 Chirala-1 TOWN P.S.	FOR APPERENCE	188,269,270 r/w 34 IPC Violated the promulgated orders of Government in view of covid-2019 and caused to spreading dangerous Virus.

Sd./- **(BALAJI YADAM)**
104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-గిద్దలూరు

ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని గిద్దలూరు రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి తెలిపారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించామని, పోలింగ్ రోజు సిబ్బంది ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామని వెల్లడించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఇబ్బంది పడకుండా తాగునీరు, చలువ పందిళ్లు, వికలాంగులు, వృద్ధుల కోసం వీల్ ఛైర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్‌లపై నిఘా ఉంచామని అన్నారు. నియోజకవర్గంలోని 284 పోలింగ్ స్టేషన్లలో 56 పోలింగ్ స్టేషన్లు సమస్యాత్మకంగా ఉన్నట్లు గుర్తించామని, అక్కడ పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో తహశీల్దారు జి సిద్దార్థ, మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ కృష్ణయ్యపై దాడికి ఖండన

ప్రజాశక్తి-గిద్దలూరు

వైసిపి రాజ్యసభ సభ్యులు, బీసీ ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్యపై శ్రీకాళహస్తిలో గురువారం జరిగిన దాడిని వైసిపి నాయకులు అరుణ్ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక పథకం ప్రకారం వైసీపీ నాయకులపై టిడిపి నాయకులు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. విజయవాడలో సిఎం జగన్మోహన్‌రెడ్డిపై దాడి చేసి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నేతలపై దాడులకు పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. బిసిల పార్టీ అని చెప్పుకునే టిడిపి, ఒక బిసి నాయకుడు కృష్ణయ్యపై దాడులకు పాల్పడటాన్ని ఏ విధంగా సమర్థించుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-కంభం రూరల్

గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి లక్ష్యమని ఆయన మరదలు కుందురు కోమలతా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం కంభం మండలం దర్గా పంచాయతీలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎల్లప్పుడూ గిద్దలూరు ప్రజల సంక్షేమం, కార్యకర్తల బాగోగులు చూసేతత్వం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నాగార్జునరెడ్డి పనిచేస్తారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తపనపడే నాగార్జునరెడ్డికి గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు. సోమవారం జరిగే ఎన్నికల్లో గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందురు నాగార్జునరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కంభం ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ ఓబుల్‌రెడ్డి, వైసిపి కంభం మండల అధ్యక్షులు గొంగటి చెన్నారెడ్డి, గ్రామ నాయకులు, కంభం మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డులో వైసీపీ నాయకుడు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం సాగింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరలా సీఎం జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరంఉందని అన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శీలం నరసింహారెడ్డి, 15వ వార్డు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో నాగార్జునరెడ్డి

వైసిపితోనే 'సంక్షేమం'

కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ అక్కలరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నుంచి 30 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఆయన వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుందురు మాట్లాడుతూ మరో అయిదేండ్లు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ వైసిపి ప్రభుత్వం రావాలని, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపి అభ్యర్థి చేరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

ఆదరించండి... అభివృద్ధి చేస్తా..

సంతనూతలపాడు టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్ కుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉన్నానని చెప్పారు. ముందుగా కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటికీ వెళ్లి టీడీపీ మ్యానిఫెస్టో పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామినిబాల, మండల టీడీపీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు శంకర్, స్థానిక నాయకులు మార్పూడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు అంబేద్కర్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఎన్

ఎనికపాడులో..

మండలంలోని ఎనికపాడు గ్రామంలో టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్ కుమార్ సోదరుడు బొమ్మాజి అనిల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ అన్న విజయ్ కుమార్ గత 15 సంవత్సరాలుగా గెలిచినా, ఓడినా ప్రజల మధ్యనే వున్నారని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తున్న ఆయనకు మీరంతా అండగా వుండి ఆయన గెలుపునకు సంపూర్ణ మద్దతి వ్వాలని కోరారు. చర్చి ప్రహరీ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు

మూడో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో స్థానిక అంబేద్కర్ నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలురు గురుకుల పాఠశాలలో మూడో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌విఎస్ సురేష్‌బాబు తెలిపారు. ఎస్‌టి 32, ఎస్‌సి 5, బీసీ 2, ఓసి ఒకటి చొప్పున ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. నాలుగో తరగతి నుంచి 9వ తరగతి వరకు బ్యాక్ లాక్ సీట్లలో ఎస్‌టి విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తిగల విద్యార్థులు పాఠశాలలో దరఖాస్తులు పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోగా అందజేయాలని కోరారు.

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మేరుగు నాగార్జున

ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలు ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న వై ప్యాలెస్‌లో శుక్రవారం వైసిపి సంతనూతల పాడు నియోజకవర్గ ఆర్యవైశ్య కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమా నికి వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులు అందరూ వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌కు అందరి దీవెనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, వైసిపి నాయకులు శిద్దా రాఘవరావు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు మద్దాలి గిరి, టీటీడీ బోర్డు మెంబర్ శిద్దా సుధీర్ కుమార్, ఏపీ ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఆర్యవైశ్య ప్రముఖులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని సానికవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ వదిన తాటిపర్తి వనజమ్మ, మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు గడప గడపకూ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. పెద్దారవీడు మండలం సానికవరం, గొబ్బూరు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్‌పిటిసి యేరువ చలమారెడ్డి, సర్పంచ్ మూల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం జెపి చెరువు గ్రామం యాదవ సామాజికవర్గానికి చెందిన 40 కుటుంబాలు శుక్రవారం తెలుగుదేశం పార్టీనీ వీడి వైసిపిలో చేరాయి. గిద్దలూరు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి బావ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి వారందరికీ వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాట్లాడుతున్న బూదాల అజితారావు

మీ ఆడబిడ్డను.. ఆదరించండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

'యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండుసార్లు పోటీ చేసి నాయకులు చేసిన మోసానికి తీవ్రంగా నష్టపోయా.. అయినా నా వెంట నడిచిన కార్యకర్తలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో మూడోసారి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా.. మీ ఆడబిడ్డగా ఆదరించండి..' అని బూదాల అజితారావు అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం మండలంలోని గంగపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తుందని తెలిపారు. ప్రత్యేక హోదా వస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించేం దుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, నాసరయ్య, సూరి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు చౌదరి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలంలోని అల్లీనగరం పంచాయతీ మాజీ ఎంపిటిసి పుల్లా కేశవరాయుడు, మాజీ సర్పంచ్ పుల్లా విజయలక్ష్మి శుక్రవారం గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్మల అశోక్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరితోపాటు కొమరోలు మండలంలో 30 కుటుంబాలు, టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. వీరికి అశోకరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎంపిటిసి పుల్లా కేశవనాయుడు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంతో పాటు కొమరోలు మండలం, అల్లీనగరం అభివృద్ధి చెందాలంటే స్థానిక అభ్యర్థి అయిన ముత్తుముల అశోక్‌రెడ్డితోనే సాధ్యమని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. మాజీ సర్పంచి విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందాలన్నా, ఆర్థికంగా ఎదగాలన్నా ఒక్క టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. వైసిపిలో మహిళలకు రక్షణ లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ఒక్క టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో ముత్తుముల అశోక్‌రెడ్డి

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ గూడూరి చెల్సియా తదితరులు

బాబు సూపర్ సిక్స్ పథకాలతో..

ప్రజా సంక్షేమం, అభివృద్ధి: గూడూరి చెల్సియా

ప్రజాశక్తి-పెద్దారవీడు

చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతాయని టిడిపి యర్రగొండపాలెం అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, డాక్టర్ మన్నే రవీంద్ర కోడలు మన్నే రాధిక అన్నారు. శుక్రవారం మండలంలోని మాచరాజుకుంట, చట్లమిట్ల, మద్దలకట్ట గ్రామా లలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బాబు సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా, ఎరిక్షన్ బాబును ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాసరెడ్డిని ఎంపీగా చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డ శేఖర్‌రెడ్డి, దొడ్డ భాస్కర్‌రెడ్డి, జడ్డా రవి, గుమ్మా గంగరాజు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం, ప్రజలను మోసం చేయడం టిడిపి అధినేత చంద్రబాబు నైజమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని పెద్ద మసీదు ప్రాంగణంలో ముస్లింలతో ములఖత్ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పుడు జగన్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో పేదలకు మరింత అండగా నిలుస్తోందని వెల్లడించారు. మరోమారు సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత మరింత పటిష్టంగా పథకాలు అమలు చేస్తారని వివరించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, ముస్లిం నాయకులు జబివుల్లా, మొగల్ కరిముల్లాబేగ్, షేక్ ఖాసింబాషా తదితరులు పాల్గొన్నారు.

మసీదు వద్ద దువా చదువుతున్న చంద్రశేఖర్

వియ్యంకుడి విల్లాల అమ్మకానికే

'బాలినేని' కొత్త ప్రచారం

- భగరీథ ఫ్యాక్టరీ ఎన్నికలప్పుడే గుర్తుకువస్తుందా..!
- టిడిపి నాయకులు దమ్మాలపాటి రమేష్ విమర్శ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వెంగముక్కపాలెం వద్ద తన వియ్యంకుడు ఏర్పాటు చేసిన 'విల్లాలు' అమ్ముకునేందుకే ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అక్కడ ఉన్న భగరీథ కెమికల్స్ ఫ్యాక్టరీని తొలగిస్తానని ప్రకటనలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు దమ్మాల పాటి రమేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎన్నికలప్పుడే బాలినేని శ్రీనివాసరెడ్డికి భగరీథ కెమికల్స్ ఫ్యాక్టరీ గుర్తుకువస్తుందన్నారు. ఈ సారి తనను గెలిపిస్తే కెమికల్స్ ఫ్యాక్టరీని అక్కడ నుంచి తొలగిస్తానని ఇటీవల బాలినేని చేసిన ప్రకటనను ఆయన తప్పుపట్టారు. ఇలాంటి ప్రకటనలు బాలినేని శ్రీనివాసరెడ్డి గతంలో కూడా చేశారని గుర్తు చేశారు. తరువాత కంపెనీ వాళ్లతో లాలూచీపడి డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు కూడా ఫ్యాక్టరీ సమీపంలో తన వియ్యంకుడు ఏర్పాటుచేసిన విల్లాలు అమ్ముకునేందుకు ఫ్యాక్టరీ అడ్డుగా ఉన్నందున అక్కడ నుంచి తొలగిస్తామని ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఒంగోలులో ఇళ్ల పట్టాల పేరుతో భారీ దోపిడి చేశారని చెప్పారు. లేఅవుట్ల ఏర్పాటుపేరుతో ఎలాంటి టెండర్లు లేకుండా బాలినేని అనుచుడు, క్రికెట్ బుకీ అయిన కిషోర్‌రెడ్డికి పనులు కట్టబెట్టారని తెలిపారు. మంత్రిగా ఉన్నప్పుడు అధికారుల బదిలీలు పేరుతో భారీగా వసూలు చేశారని, కాంట్రాక్టర్ల వద్ద కమిషన్‌లు వసూలు చేశారని ఆరోపించారు. అవినీతికి కేరాఫ్‌గా బాలినేని శ్రీనివాసరెడ్డి ఉన్నారని తెలిపారు.

పగటి ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్త..

- ఉపాధి పనులు జరిగే ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, టెంట్‌లు ఏర్పాటు చేయాలి..
- కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పగటి ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులతో ప్రాణనష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఒక ప్రకటనలో కోరారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ఎండలో తిరగకుండా ఇంట్లోనే ఉండాలన్నారు. మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత ఉంటే ఎక్కువగా బయట తిరగరాదన్నారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, తలకు టోపీ పెట్టుకోవాలని లేదా రుమాలు చుట్టుకోవాలన్నారు. తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తరచుగా నీటిని తాగాలన్నారు. వేసవిలో వద్ధులు గర్భిణీలు బాలింతలు ఎండలో తిరగరాదన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు, పండ్ల రసాలు, కొబ్బరినీరు, నిమ్మరసం ఏదైనా తాగాలన్నారు. ప్రతిరోజు కనీసం 15 గ్లాసులు నీళ్ల తాగాలన్నారు. మాంసాహారం తగ్గించి తాజా కూరగాయలను ఆహారంలో తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎండలోకి వచ్చినప్పుడు.. తల తిరగడం, వాంతులు వంటి లక్షణాలు ఉంటే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోవాలని, ఫ్యాన్లు వాడడం, చల్లని నీటిలో స్నానం చేయడం వంటివి జాగ్రత్తలు పాటించాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడలో చేర్చి చల్లటి నీటితో ఉంచిన గుడ్డతో శరీరం తుడవాలన్నారు. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేంతవరకు చూడాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ , ఓఆర్ఎస్ కలిపి నీటిని తాగవచ్చున్నారు. ముఖ్యంగా 70 నుంచి 80 సంవత్సరాలు దాటిన వారి ఆరోగ్య పరిస్థితి గమనించుకోవాలన్నారు. వద్ధులు తీసుకునే ఆహారంలో ద్రవపదార్థాలు అధికంగా ఉండేలా వారి కుటుంబీకులకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించామన్నారు. ప్రస్తుత వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు 47 నుంచి 48.3 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిందన్నారు. వడగాల్పులు పెరిగితే పశువులు, గేదెలు, పక్షులు, జంతువులు మతి చెందే అవకాశం ఉందని మరణాల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఉపాధి పనులు జరిగే ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, టెంట్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రస్తుతం జిల్లాలో 70 వేల ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉండగా మరో రెండు లక్షల ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించామన్నారు. ఉపాధి హామీ పనులు ఉదయం 6 నుంచి పదిన్నర గంటలకు పూర్తయ్యేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో వడ గాల్పులు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుంచి సమాచారం అందిందన్నారు. పెంపుడు జంతువులు, పక్షులు, పశువుల కోసం గ్రామాల్లో ఉన్న 310 నీటి కుంటలను నీటితో నింపాలని ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

అంబేద్కర్ నగర్‌లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక అంబేద్కర్‌నగర్‌లో టిడిపి జిల్లా నాయకులు కాట్రగడ్డరమణయ్య ఆధ్వర్యంలో టిడిపి అభ్యర్థి బిఎన్.విజయకుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఇంటింటికి తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కాట్రగడ్డ రమణయ్య, శిద్దా సుధాకర్, మాజీ ఎంపిటిసి కాట్రగడ్డ కృష్ణవేణి, నూకల సుబ్రహ్మణ్యం, యడ్లపల్లి రమణయ్య, యడ్లపల్లి సురేష్, కాట్రగడ్డ ఏడుకొండలు, గంగుల పార్వతి, శావబత్తిన రమణమ్మ, అంబేద్కర్‌నగర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలను లైవ్‌లో వీక్షించేలా ఏర్పాట్లు

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల లైవ్ వెబ్‌కాస్టింగ్ స్పష్టంగా వీక్షించేలా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లైవ్ వెబ్ కాస్టింగుకు సంబంధించి ఒక నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఒకేసారి చూసేలా ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. వీటిని వీక్షించే సిబ్బందికి ఏయే అంశాలను పరిశీలించాలో తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నమోదు రిజిస్టర్లను, వారి కోసం ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాట్లను చేయాలన్నారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ ఆర్.శ్రీలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఇతర అధికారులు ఉన్నారు.

కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

వైసీపీతోనే సంక్షేమం,అభివృద్ధి

- చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్
- 20 కుటుంబాలు వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-చీరాల

పేద ప్రజల అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివద్ధి కోసం అహర్నిశలూ కృషి చేయడమే వైసీపీ లక్ష్యం అని నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. శనివారం పట్టణంలోని మూడవ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. మున్సిపాలిటీ 3వ వార్డులోని షేక్ జిలానీ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీనీ వీడి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన వైసీపీ ప్రభుత్వం నూతన మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు అండగా నిలబడిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా చీరాల ప్రాంతంలో స్వేచ్ఛ, ప్రశాంతతతో పరిపాలన జరిగిందని, అదేవిధంగా నియోజకవర్గంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించామని అన్నారు. జరగనున్న ఈ నెల 13వ తారీఖున జరగనున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై చీరాల ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపి ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కలవకూరి యానాదిరావు, షేక్ సలామ్, కంకణాల నాని పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో కరణం వెంకటేష్

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India &Anr.)

Name and Address of Candidate : **GOVINDU KONDURI**
3-136, RUDRAMAMBAPURAM,
MOTUPALLI, CHINNAGANJAM MANDAL
BAPATLA DISTRICT

Name of the Political Party : **INDEPENDENT**

Name of the Election : **General Elections of Legislative Assembly, Andhra Pradesh State-2024**

Name of the Constituency :**104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.**

I, Sri. Govindu Konduri S/o Somaiah, a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	ADJ Jr Civil Court Chirala	Cr.No. 86/2015 Cr.No.67/2017	Examination	1.Cr.No. 86/2015 U/s 323,509 r/w IPC 2. Cr.No.67/2017 U/s 323,324,143 r/w 149 of IPC Bet and abusing the complaint Using Criminal Force and Modest of the women Bet and Causing bleeding injury to the complaint
2.	2 nd ADJ Court Nellore	Cr.No.69/2016	Examination	1.Cr.No.69/2016 U/s 147,323,354,506 r/w 149 of IPC Selling the Ganja
3.	Not applicable	Cr.No. 124/2023 Bapatla Rural Ps	Under Investigation	Cr.No. 124/2023 U/s 20(6), (ii)(B) r/w 8(B) NDPS ACT

Sd./- **(GOVINDU KONDURI)**

104-PARCHUR ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH.

ప్రచారంలో సినీ హీరో నిఖిల్

టిడిపి అభ్యర్థి కొండయ్యను గెలిపించండి

- సినీ హీరో నిఖిల్ - ఓటు ప్రాధాన్యత వివరిస్తూ 2కె వాక్

ప్రజాశక్తి-చీరాల

తన మామయ్య, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ అభ్యర్థి ఎంఎం కొండయ్యకు ప్రజలు అందరూ మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరుతూ సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ఓటు విలువను తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్యకు మద్దతు తెలుపుతూ తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో పోలేరమ్మ గుడి దగ్గర నుంచి గడియార స్తంభం వరకు 2కె వాక్ నిర్వహించారు. కార్యక్రమంలో సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ, మాజీ శాసనసభ్యులు గరటయ్య యువ నాయకులు గౌరీ అమర్నాథ్ హాజరయ్యి ఓటు ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి.. ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎంఎం కొండయ్య కృషి చేస్తారని అన్నారు. ఈ పాటికే నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలు గుర్తించారని జరగనున్న ఎన్నికలలో ప్రజలందరూ మద్దతు ఇచ్చి గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక వెంటనే సమస్యల పరిష్కారానికి పాటు పడతారని చెప్పారు. ఈ నెల 13న ఎంఎం కొండయ్యకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

10 కుటుంబాలు టిడిపిలో చేరిక

పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి 10 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. రానున్న ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి టిడిపి-బిజెపి-జనసేన పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. కార్యక్రమంలో తొణతం అక్కిరెడ్డి, కొర్రపాటి వెంకటేశ్వర్లు, రావేళ్ల సాత్విక్, వరగాని లాజర్, నంబూరి జ్యోతి కుమార్, కొర్రపాటి సతీష్, మార్పు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో మాగుంట

'ఉపాధి' వేతనం రూ.400 చేస్తాం..

- కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకరరెడ్డి
- ఒంగోలులో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇండియా వేదిక ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధి హామీ వేతనం రూ.400 ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకరరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరంలోని కబడ్డీపాలెం, కొత్త పట్నం బస్టాండ్ సెంటర్, క్లౌ పేట, మిరియాలపాలెం సెంటర్ మీదుగా పాత మార్కెట్ బండమిట్ట మర్కజ్ మసీదులో ప్రచారం చేశారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉద్దండి మల్లికార్జున రావు, దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి, ఒంగోలు రూరల్ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జాకబ్, ఎస్కె రసూల్, గిద్యోన్, సుదర్శి రవితో పాటు సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఎం జిల్లా కమిటీ నాయకులు చీకటి శ్రీనివాసరావు, నగర కమిటీ సభ్యులు సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

శనివారం సాయంత్రం నుంచి

అభ్యర్థులు ప్రచారాలను నిలిపివేయాలి

జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికల కమిషన్ నిబంధనలు అనుసరించి 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి పోటీలోని అభ్యర్థులు తమ ప్రచారాలు పూర్తిగా నిలిపివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల ప్రచారాలు ముగియడంతోనే బాపట్ల జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. సైలెంట్ పీరియడ్ గా ఎన్నికల కమిషన్ ప్రకటించిందన్నారు. స్టార్ క్యాంపెయిన్ వ్యక్తులు శనివారం సాయంత్రం నుంచి ప్రచారాలలో పాల్గొనరాదన్నారు. 13వ తేదీన సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించడానికి అభ్యర్థులు లేదా ఏజెంట్లకు మాత్రమే అనుమతులు ఉంటాయన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పోలింగ్ రోజున అభ్యర్థులు తిరగడానికి మూడు వాహనాలకు మాత్రమే పరిమితి ఉందన్నారు. వాహనాల పాస్‌ల కొరకు ముందస్తుగా అనుమతులు పొందాలన్నారు. ఒక వాహనంలో డ్రైవర్‌తో కలిపి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందన్నారు. బాపట్ల జిల్లాలోని 70 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా తెలిపారు. ముఖ్యంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీటి సౌకర్యం, షామ్యానాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి 12వ తేదీన పోలింగ్ యంత్రాలు, సామాగ్రిని తీసుకుని పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్తారన్నారు. పోలింగ్ తదుపరి బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలోని స్ట్రాంగ్ రూములలో ఈవీఎంలను భద్రపరుస్తారని చెప్పారు. ఓట్ల లెక్కింపు వరకు వాటికి పటిష్ఠ భద్రత కల్పిస్తామన్నారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, నోడల్ అధికారి హరికృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, పోటీలోని అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా

ప్రతి మహిళా 'మహాశక్తి' కావాలి

- చంద్రబాబు స్ఫూర్తితోనే మహిళలు రాజకీయ ప్రవేశం
- నారీ భేరి ఆత్మీయ సమావేశంలో 'ఏలూరి'

మాట్లాడుతున్న ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

సీఎం జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, జగన్ పాలనకు మహిళలే చరమగీతం పాడి జరగనున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ప్రతి మహిళ ఒక మహాశక్తి కావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఇసుక దర్శి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా మణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తిని చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి రాజకీయ చైతన్యం కల్పించి వారికి రాజకీయాల్లో చోటు కల్పించారన్నారు.

కారంచేడును అభివృద్ధి చేస్తా..

కారంచేడు: కారంచేడు ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, సంక్షేమాన్ని అమలు చేస్తానని, అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తానని టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. కారంచేడులో టిడిపి కూటమి అభ్యర్థి ఏలూరి ఎన్నికల ప్రచారానికి శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హారతులు పట్టి.. పూలవర్షం వచ్చింది. గుర్రం సవారీతో, ఎడ్ల బండిపై ఊరేగించి ఏలూరికి బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏలూరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసీపీ పరిపాలనలో మన రాష్ట్రం అభివృద్ధి కొరవడిందన్నారు. యువతకు ఉపాధి లేదన్నారు. సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోతుంటే దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉంటే ప్రభుత్వం చోద్యం చూస్తూ కాలం గడిపిందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి పోయిందని అన్నారు. మన రాష్ట్రం అభివృద్ధిని సాధించాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రజాకూటమి ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకురాగానే అభివృద్ధి చేసి చూపిస్తా మని హామీ ఇచ్చారు. ప్రచారంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

స్కూటీపై ఏలూరి ప్రచారం

● 'బారులు' తీరిన భారతం..!

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓ వైపు రాజకీయ నేతల ప్రచార వేడి.. మరో వైపు ఎండ వేడి.. కొనసాగుతుండగా..
శుక్రవారం మధ్యాహ్నం ఒంగోలులోని బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మద్యం దుకాణం వద్ద బారులు తీరిన మందుబాబులు..

- ప్రజాశక్తి, ఒంగోలు ఫోటోగ్రాఫర్